# క్రిందింటి తెలుగావిడ! - by SKU



నేను వుండే దగ్గర అన్నీ హై-రైజ్డ్ బిల్డింగ్స్. ఒకోటీ 30 పైన అంతస్థులు వున్న అపార్ట్ మెంట్లు. సాధారణం గా మన దేశీలు వీటిల్లో ఎక్కువ వుంటారు. దానికి కారణం డవున్ టవున్ కి ఇక్కడ నుండి వెళ్ళటం చాలా సులువు. మొత్తం ఇక్కడ వున్న బిల్డింగ్స్ అన్నిటిలో కలిపి దాదాపు 300 - 400 తెలుగు కుటుంబాలు వుంటున్నాయి అని మా వీడియో కేసెట్ షాప్ అబ్బాయి చెప్పారు. మా కోసం ఈ మధ్యే తెలుగు కేసెట్లు కూడా తేవటం మొదలెట్టారు.

మరి ఇక్కడ దాదాపు 8 నెలలు గా వుంటున్నా, ఇంతవరకూ ఎవరూ తెలుగు వాళ్ళ మాటలు వినటమే కానీ పలకరించి మాట్లాడటం జరగలేదు. లిఫ్ట్ లో ఎప్పుడయినా ఒక తెలుగు మాట వినిపించేది అదివరకు. కానీ ఈ మధ్య నేను ఆరోగ్య పరిరక్షణ ప్రోగ్రాం లో భాగం గా లిఫ్ట్ మానేసి మెట్లు వాడటం మొదలెట్టాను.

నిజం చెప్పాలంటే ఆరోగ్య పరిరక్షణ కాదు లెండి! ఓ రోజు లిఫ్ట్ ఎక్కాను. మాములుగా మనం వెళ్ళాల్సిన ఫ్లోర్ బటన్ నొక్కగానే లిఫ్ట్ తలుపు మూసుకోవాలి. ఆ రోజు మూసుకోలేదు. నేను కొంచెం బండ గా ఆ తలుపు ని బలవంతం చేసి, మూసుకొనేలా చేసాను. అది మూసుకుంది, కానీ కదలలేదు. కొంచెం సేపు చూసి, అది కదలక పోయేసరికి, తలుపు తెరుద్దాం అని చూస్తే తలుపు రాలేదు. నాకు టెన్షన్, భయం! అదృష్టవశాత్తూ ఆ రోజు నా సెల్ ఫోన్ వెంట తీసుకెళ్ళాను, మా రూమ్మేట్ ఇంట్లో వుంది, లిఫ్ట్ మధ్య లో కాకుండా గ్రౌండ్ ఫ్లోర్ లోనే ఆగి పోయింది!

మా రూమ్మేట్ కి ఫోన్ చేసి, నేను లిఫ్ట్ లో ఇరుక్కుపోయాను.. నన్ను బయటకి రప్పించే ఉపాయం చూడమన్నాను. ఆవిడ షవర్ లో వుంది నేను ఫోన్ చేసే టైమ్ కి. మా బిల్డింగ్ సూపర్ కి ఫోన్ చేస్తే ఆరోజు ఆయన డే-ఆఫ్ ఏమైనా కావలిస్తే పక్క బిల్డింగ్ సూపర్ ని కలవమని మెసేజ్ వచ్చిందిట! పాపం ఆదరా బాదరా గా స్నానం పూర్తి చేసి, పక్క వీధి లోని బిల్డింగ్ సూపర్ దగ్గరకి వెళ్ళి ఆయన్ని పిలుచుకు వచ్చి నన్ను బయటకి రప్పించింది. ఈ మొత్తం కార్యక్రమం అయేలోపు గంటన్నర నేను లిఫ్ట్ లోనే వున్నాను.

పెద్ద ప్రాణానికి ఏమీ ఢోకా లేదు అని తెలుసు కానీ, భయం! ఏంటీ-క్లైమాక్స్ ఏంటంటే.. ఈ లిఫ్ట్ కి రిపేర్ అని బయట పెద్ద నోటిస్ పెట్టి వుంది. దానిని చూడాల్సిన సమయం లో చూడకుండా లిఫ్ట్ తలుపు ఖాళీ గా తెరచి కనపడగానే బుడుంగు మని దూరి పోయా.. ఎదో పాత సినిమా పాట వుంది చూడండి.. "ఎరక్క పోయి వచ్చాను ఇరుక్కుపోయాను" అని, అలాంటి సమాధానం చెప్పాను.. మా రూమ్మేట్ "లిఫ్ట్ లో దూరే ముందు ఆ నోటిస్ చూడలేదా?" అని అడిగినప్పుడు.

సరే, ఈ అనుభవం వలన ఇంక ఎప్పుడూ లిఫ్ట్ ఎక్కలేదు. లిఫ్ట్ ఎక్కే ధైర్యం చేయలేదు కానీ, అప్పటి నుండి లిఫ్ట్ వైపు నుండి వెళ్ళినప్పుడల్లా ఏ లిఫ్ట్ కైనా రిపేర్ నోటీస్ వుందెమో చూడటం మాత్రం మర్చిపోను !!

అలా మెట్లు ఎక్కటం మొదలెట్టడం తో జనాలని కలిసే ఆ కాస్త అవకాశం కూడా లేకుండా అయ్యాను. మా రూమ్మేట్ ఎప్పుడైనా అంటూండేది.. కింద థర్డ్ ఫ్లోర్ లో ఎవరో తెలుగు వాళ్ళు అనుకుంటా మాటలు వున్నాను లిఫ్ట్ లో అని. (తనకి నాకున్నంత లిఫ్ట్ భయం లేదు లెండి!)

మొన్న పెగురు అయిపోయింది. తోడు పెడదాం అని చూస్తే, ఇంట్లో పాలు లేవు. క్రింద స్టోర్ కి పెళ్ళాను.. ఇంట్లో వేసుకునే పిచ్చి బట్టల్లో. పాలు కొనుక్కొని తిరిగి వస్తుంటే, ఎంట్రన్స్ దగ్గర నా ముందు ఇద్దరు ఆపిడలు (ఆవడలు కాదు.. పెద్దాపిడలు) పెళ్తున్నారు. నేను నా తాళం తీసేలోపు ఒకాపిడ తన తాళం తో తలుపు తెరచి సైకిల్ పట్టుకుని వస్తున్న తన కొడుకు కోసం తలుపు పట్టుకున్నారు. పెనకాల ఆ అబ్బాయి పెళ్ళాక పెళ్దాం అని పక్కకి నుంచుని ఎదురు చూస్తున్న నన్ను చూసి, ఆపిడ "తొరగా నడవరా పెధవా!" అని అన్నారు పిసుగ్గా.

అది పిని నా హృదయం ఉప్పొంగింది.. మన స్వచ్ఛమైన తెలుగు మాట పిన్నందుకు! నా పుత్సాహం లో ఆపిడ ఎందుకో కోపం గా పున్నారు అన్న పిషయం కూడా పట్టించుకోకుండా, "మీరు తెలుగువాళ్ళాండీ?" ఒక చొప్పదంటు ప్రశ్న వేసాను. అలా కాకపోతే మరి ఎలాగ తెలుగు వాళ్ళతో మాటలు ప్రారంభిస్తాం చెప్పండి?

"ఈపిడ కాదు, మేము, అవును" చెప్పారు ఆపిడ తన పక్కన పున్న ఆపిడ కాదు, తామొక్కళ్ళే తెలుగు వాళ్ళమని చెప్పటానికి.

తరువాత ఆబ్వియస్ ప్రశ్న .. "ఈ బిల్డింగేనా? ఏ ఫ్లోర్?" అడిగాను.

కానీ ఈ లోపే ఆపిడ "మీ పేరేమిటి?" అని అడిగారు. నేను సమాధానం చెప్పాను.

దానికి ఆపిడ "మీ ఆయన పేరా అది?" అని అడిగారు. (ఆపిడ ఇలా అన్నారని తరువాత ఒక ఫ్రెండ్ తో చెప్తే తను అంది.. "మీరు నా పేరు అడిగితే, నా పేరు చెప్పక మా ఆయన పేరు ఎందుకు చెప్తానండీ?" అని అడగలేకపోయావ్? అని! కానీ మనకి అంత క్విక్ పిట్ లేదు)

ఇంతకీ నేను, "లేదండీ అది నా పేరు" చెప్పాను.

"మరి ఒక్కళ్ళూ పుంటున్నారా?" రెండో ప్రశ్న!

"లేదండీ, నేనూ ఇంకో గుజరాతీ అమ్మాయీ కలిసి పుంటాము" చెప్పాను.

"ఆపిడకీ ఆయన లేరా?" మరో తూటా! నాకు నిజంగా చిరాకు వేసింది ఈపిడ ఆయనల గోల కి. అయినా తెచ్చిపెట్టుకున్న సహనం తో "లేరు. ఆయన మస్కట్ లో పుంటారు. ఇక్కడ నేను తన పేయింగ్ గెస్ట్ ని" చెప్పాను.

"మీదే ఫ్లోర్?" మళ్ళీ అడిగాను. ఆపిడ ప్రశ్నల వరద కి కట్ట వేయటానికి అన్నట్టు.

అబ్బే.. ఆపిడ మళ్ళీ నా ప్రశ్నని సి పినకుండా మరొక్క ప్రశ్న సంధించారు నా మీదకి.. "మీదే ఫ్లోర్?"

"ఏమిటీ ఈపిడ కి అసలు అవతల వ్యక్తి మాటలు పినే అలవాటు లేదా?!" అనుకుంటూ ఆపిడ ప్రశ్న కి సమాధానం చెప్పాను.

"అంటే మీరేనా? అర్థరాత్రి లేచి ఆ దబా దబా చప్పుళ్ళు చేసేది?!" అడిగారు కొంచెం స్వరం పెంచి.

నేను అదిరిపోయాను. దబా దబా చప్పుళ్ళు చేయటం ఏమిటీ? ఏమంటున్నారు ఈపిడ?! అనుకుంటూ.. "ఏంటండీ?" అడిగాను.. నేను సరిగ్గానే పిన్నానా లేదా అని కన్ ఫర్మ్ చేసుకోవటానికి అన్నట్టు.

"అదే.. మీ క్రింద ఫ్లోర్ లో వుంటాము మేము థర్డ్ ఫ్లోర్ లో. రోజూ అర్థ రాత్రి లేచి ఏం చప్పుళ్ళు చేస్తారు?" మళ్ళీ అడిగారు.

"చప్పుళ్ళా? అదేం లేదే.. మా ఇంట్లో చిన్నపిల్లలు కూడా ఎవరూ లేరు, మేమూ రోజంతా ఇంట్లో వుండము." చెప్పాను. నిజానికి ప్రస్తుతం నేను ఇంట్లోనే వుంటున్నాను అని చెప్తే.. అయితే నువ్వేనా అని నా మీద ఎక్కడ యుద్ధానికి వస్తారో అని భయపడి.

ఇంతలో లిఫ్ట్ దగ్గరకి వచ్చాం. ముందు ఆపిడ లోపలికి నడిచి, నా కోసం తలుపు ఆపే ప్రయత్నం చేసారు. అమ్మో.. ఈపిడ తో లిఫ్ట్ లో వెళ్తే ఆ కాస్త టైము లో కూడా బుర్ర తినేలా వున్నారు! అనుకొని, "లేదండీ, నేను మెట్లు ఎక్కి వస్తాను." చెప్పి మెట్ల వైపు నడిచాను.

ఇంట్లోకి వచ్చేసరికి, మా రూమ్మేట్ వచ్చి వుంది. "రోజూ రాత్రి ఏమిటీ దబా దబా చప్పుళ్ళు చేస్తున్నావుట? కిందాపిడ చెప్పింది" అన్నాను తనతో.

"చప్పుళ్ళా? మనింట్లో దెయ్యాలు ఏమన్నా చేస్తున్నాయెమో. ఇద్దరం పది దాటితే లైట్లు ఆర్పేస్తుంటే చప్పుళ్ళు చేయటం ఏమిటీ?" అడిగింది.

"లేదు. నేను CSI ప్రోగ్రాములు చూసి పడుకునేటప్పటికి రోజూ రెండు అవుతోంది. కానీ, నేను అసలు నడవను కూడా.. మరి ఇంకెక్కడ నుంచి చేస్తున్నాం చప్పుళ్ళు? ఇవాళ ఎవరో ఒకాపిడ కింద తెలుగు లో మాట్లాడుతోంటే తెలుగు వాళ్ళు, పరిచయం చేసుకుందామని పలకరించాను. దానికి ఆపిడ నన్ను ఇంటరాగేట్ చేసేసింది" ఆపిడ తో నా సంభాషణ మొత్తం పివరించాను. "పైన వుండేది తెలుగోళ్ళే అని తెలిసింది కదా.. ఈ సారి ఎప్పుడన్నా ఆపిడకి అర్థరాత్రి అంకమ్మ శివాలు పినిపిస్తే, పైకి వచ్చేసి తలుపు కొడతారెమో.. హాల్ లో నువ్వే పడుకుంటావు.. మరి చూసుకో!" టీజ్ చేసాను.

"పని చూడమంటాను. ఇలాంటి వాళ్ళకి బుద్ధి రావాలంటే నిజం గా చప్పుళ్ళు చేస్తే ఎలా వుంటుందో చూపించాలి." కసి గా అంది మా రూమ్మేట్!

---

మీ సలహాలు, సూచనలు, అభిప్రాయాలు రచయిత్రి SKU కి తెలియపరచండి.